# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 71 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 21 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## సింగరేణిని కాపాడుకుంటాం

అవసరమైతే ప్రధానిని కలుస్తాం

వేలదిమంది కొంగుబంగారం సింగరేణి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


2లో..

## తెలంగాణ గుండెచప్పుడు జయశంకర్ సార్



### వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్ సంస్మరణ

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణ సిద్ధాంత కర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి జూన్ 21సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సీఎం అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ విలేజ్‌గా ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



సీఎం రేవంత్ రెడ్డి ని సన్మానిస్తున్న ఆషాఢ మాస బోనాల ఉత్సవాల కమిటీ ప్రతినిధులు

### బోనాల ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన

## ఉత్సవ కమిటీ ప్రతినిధులు

వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ సీఎంకు సన్మానం

ఈసారి జరిగే బోనాల జాతరకు ఆహ్వానం అందజేసిన ఉమ్మడి కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య

హైదరాబాద్, జూన్ 20(ప్రభాత ఉదయం) రానున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఘనంగా సత్కరించారు. ఈసారి జరిగే బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గాజుల అంజయ్య ముఖ్యమంత్రిని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ మాజీ చైర్మన్లు పొటేల్ సదానంద్ యాదవ్, మధుసూదన్ గౌడ్, ఆలే భాస్కర్ రాజ్ లతోపాటు ప్రతినిధులు మధుసూదన్ యాదవ్, దినేష్, హాన్స్ రాజ్, కైలాస్, వెంకటేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



### సింగరేణిపై కేంద్రం

## ద్వంద్వ వైఖరి

ప్రభుత్వ రంగ సంస్థలకే గనుల కేటాయింపు జరగాలి

మా ఆలోచన సింగరేణి సంస్థకి చెప్పాం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణి కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వంకి సంబంధించిందని ఆయన అన్నారు. సింగరేణికే గనులు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నట్టు స్టేట్మెంట్ ఇచ్చారు కిషన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలకే బొగ్గు గనుల కేటాయింపు జరగాలన్నారు. కేంద్ర నిర్ణయం సరికాదు.. రాష్ట్రంలో ఉన్న గనులు%ా% ప్రభుత్వ సంస్థలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని, సీఎం త్వరలో ప్రధాని ని కలుస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర సమస్యలు..సహకారం.. సింగరేణి అంశాలు ప్రధాని దృష్టికి తీసుకెళ్తారని, వేలంలో పాల్గొనాలో వద్దో నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు. మా ఆలోచన సింగరేణి సంస్థ కి చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. శాంతి భద్రతల విషయం లో కఠినంగా ఉంటామని, ఉక్కుపాదం తో అణచివేస్తామని ఆయన తెలిపారు. ఏపీ ప్రభుత్వం నుండి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదని, బీఆర్ఎస్ ఆలోచన చూస్తుంటే జాలి వేస్తుందని ఆయన అన్నారు. టీడీపీ నుండి నేర్చుకోవాలని అనుకుంటున్నారు వాళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. స్పీడ్ గా నిర్ణయాలి తీసుకుంటే కాళేశ్వరం లెక్క ఐతదని, మేడిగడ్డ విషయంలో NDSA నివేదిక మేరకే పనులు అని ఆయన తెలిపారు. రిపేర్లు చేసినా..కూలిపోదు అనే గ్యారంటీ లేదు అని నిపుణుల కమిటీ చెప్పిందన్నారు. ఇసుక సిల్ట్.. నిపుణుల సూచన మేరకే తీస్తుందని, ధర్నా చేస్తున్న విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ అని, మీ ఆలోచన మేరకు ఉద్యోగాల భర్తీ అని ఆయన వ్యాఖ్యానించారు.



### సింగరేణిపై కాంగ్రెస్, బిజెపిల

## కుట్రలు

వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు

మండిపడ్డ మాజీమంత్రి కెటిఆర్

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన తెదేపా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం ..మిగతా 2లో

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఆదుకోవాలి



హైదరాబాద్, జూన్ 20(ప్రభాత ఉదయం)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ఆ పార్టీ పక్కన పెట్టేసింది అని బీఆర్ఎస్ సీనియర్ నేత దేవీ ప్రసాద్ మండిపడ్డారు.తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పింది. కానీ బ్రాహ్మణ పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. విదేశాల్లో చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్‌షిప్ రాక ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ..మిగతా 2లో



## ఢిల్లీ మద్యం కేసులో ఊరట

కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం): మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భారీ ఊరట లభించింది. ఈ కేసులో దిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో 48 గంటల పాటు బెయిల్ ఆర్డరును నిలిపివేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో మార్చి 21న ఈడీ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ పిటిషన్‌కు ..మిగతా 2లో

## నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం



లీకు ఆరోపణలు వస్తున్నా చర్యలు లేవా

మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం): నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసి-నెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల ..మిగతా 2లో

# సింగరేణిని కాపాడుకుంటాం

## అవసరమైతే ప్రధానిని కలుస్తాం
## వేలదిమంది కొంగుబంగారం సింగరేణి
## డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, జూన్ 20 (ప్రభాత ఉదయం): సింగరేణిని కాపాడుకునేందుకు ప్రధానిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విపక్షనేతలను కలుపుకుని వెళ్లి కలసి పరిస్థితిని వవరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్ల సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు



గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.



# సింగరేణిపై కాంగ్రెస్, బిజెపిల కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఎ÷–లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.



# తెలంగాణలో మరోసారి ఈడీ సోదాలు కలకలం

## పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో తనిఖీలు

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం.




# నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం

మొదటి పేజీ తరువాయి...

జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది వ్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గ్టటెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. ఉక్రెయిన్?రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్? గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తు తాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.




# ఖాళీ పోస్టులను భర్తీ చేయండి


## గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు ధర్నా
## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ ధర్నా

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): గ్రూప్-2 ఖాళీలను 2వేలు, గ్రూప్-3 పోస్టులను 3వేలు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు, నిరుద్యోగ యువత గురువారం ధర్నా చౌక్ వద్ద భారీ నిరసనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వేదిక వద్దకు చేరుకున్న నిరసనకారులు గ్రూప్-1 మెయిన్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికను 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దం విరామం తర్వాత గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైనందున, 563 గ్రూప్-ఐ పోస్టుల భర్తీలో ప్రభుత్వం తమకు తగిన అవకాశం కల్పించాలని ఆశావహులు కోరుతున్నారు. గ్రూప్-%×× , ×××% పరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయడం, ప్రభుత్వ , స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్, %+ూ% 46 ను రద్దు చేయడం , రెసిడెన్షియల్ విద్యా సంస్థల రిక్రూట్‌మెంట్‌కు ఎంపికైన అభ్యర్థులకు రిలింక్విష్‌మెంట్ ఎంపికను అందించడం. నిరుద్యోగ యువత లేవనెత్తిన ఇతర డిమాండ్లు. నల్గొండ నుంచి వచ్చిన సింధూజ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నిరుద్యోగ యువత సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. “మేము రాహుల్ గాంధీతో లేవనెత్తిన అదే డిమాండ్లు , ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ నినాదం %-% మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి %-% అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను ఆకర్షించడానికి ఎరగా ఉపయోగించారు , ఇప్పుడు వారు తప్పిపోయారు, “అని ఆమె అన్నారు.

# ఢిల్లీ మద్యం కేసులో ఊరట

మొదటి పేజీ తరువాయి...


సంబంధించి గురువారం ఉదయం (జూన్ 20న) తీర్పు రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ జడ్జి నియాయ్ బిందు.. అదే సాయంత్రం బెయిల్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, బెయిల్ బాండుపై సంతకం చేసేందుకు వీలుగా 48 గంటలపాటు స్టే విధించాలని న్యాయస్థానాన్ని ఈడీ కోరింది. తద్వారా ఈ తీర్పును పై కోర్టులో సవాలు చేసేందుకు వీలు కలుగుతుందని విన్నవించింది. అయినప్పటికీ ఈడీ వాదనను తోసిపుచ్చిన కోర్టు.. అందుకు నిరాకరించింది.కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆప్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆప్ నేత, దిల్లీ మంత్రి అతిశీ సత్యమే గెలిచిందన్నారు. సత్యానికి కొన్నిసార్లు ఇబ్బందులు రావొచ్చేమో గానీ.. ఓటమి మాత్రం ఉండదన్నారు.



# వడదెబ్బతో ఉత్తరాది ఉక్కిరిబిక్కి

## పలు రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతలు
## దేశవ్యాప్తంగా 110 మంది మృతి
## 40 వేల హీట్ స్ట్రోక్ కేసులు నమోదు

న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు, ఉష్ణోగ్రతలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జూన్ మాసం చివరికి వచ్చినా కూడా ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో వేడి తీవ్రత తగ్గలేదు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు దేశంలో 110 వడదెబ్బ మరణాలు నమోదైనట్లు కేంద్రం ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. దీంతో పాటు వేసవిలో మొత్తం 40,272 వడదెబ్బ కేసులు నమోదయ్యాయి.అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్ (36), ఆ తర్వాతి స్థానాల్లో బీహార్ (17), రాజస్థాన్ (16) ఉన్నాయి. ముఖ్యంగా, మే నెలాఖరు వరకు 56 మంది హీట్‌స్ట్రోక్ మరణాలు, 24,849 కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు దేశరాజధాని ఢిల్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో నిప్పుల కొలిమిలా ఉంది.ఇదిలా ఉంటే, కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా బుధవారం దేశంలో వడగాలుల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. హీట్‌వేవ్‌పై రాష్ట్రాలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అతుల్ మార్గదర్శకాలు జారీ చేశారు. వడదెబ్బకు గురైన వారికి అందిచాల్సిన చికిత్స, ప్రత్యేక ఏర్పాట్ల గురించి సమీక్షించారు. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావొద్దని, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.



# పర్యాటక భవన్‌లో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

## ఉద్యోగులు లేక.. దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం): హిమాయత్ నగర్ పర్యాటక భవన్‌ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోవడం, హాజరుశాతం తక్కువగా ఉండటంపై మంత్రి ఆగ్రహించారు. ప్రతీ ఫ్లోర్ తిరిగి ఉద్యోగులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ కుర్చీలే ఎక్కువగా దర్శనం ఇవ్వడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర కాలానికి సంబంధించిన అటెండెన్స్ జాబితా తయారు చేయాలని వెంటనే ఆదేశించారు. హాజరుశాతం, ఉద్యోగులు పనితీరుపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఉన్నతాధికాల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకూ బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సుస్పష్టం చేశారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి అని దేవీ ప్రసాద్ డిమాండ్ చేశారు.విదేశాల్లో ఉన్న బ్రాహ్మణ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్ విడుదల చేసి ఆదుకోవాలి. బ్రాహ్మణుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారు. వారి దగ్గర మేధాసంపత్తి తప్ప ఆస్తులు లేవు. ప్రభుత్వాలు మారితే పథకాలు మంచిగా అమలు కావాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం మారితే పథకాలు ఆగిపోతున్నాయి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహిళా శక్తి కార్యక్రమంపై డీఆర్ డీవో అధికారులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం



## మహిళా శక్తి పథకం అమలు తీరుతెన్నులపై రాజేంద్రనగర్‌లో జరిగిన సమీక్షా సమావేశం పాల్గొన్న మంత్రి సీతక్క

రాజేంద్రనగర్,జూన్ 20(ప్రభాత ఉదయం) మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నాం అని గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు.మహిళా ఉన్నతి తోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందన్నారు. ప్రజాపాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళలను ప్రోత్సహిస్తు న్నామన్నారు. రాజేంద్రనగర్ లోని తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో గురువారం జరిగిన మహిళా శక్తి సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరాలు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాదించగలమని తెలిపారు. ఆధార్ కేంద్రాలు, మీ సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ కావాలన్నారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని గుర్తు చేశారు. పాలను కూడా కల్తీ చేస్తున్నారన్నారు. అందుకే కల్తీ వస్తువుల పైన యుద్ధం చేయాలన్నారు. ఆరోగ్యం సరిగా లేకపోతే ఎంత డబ్బు వున్న నిరుపయోగమే అన్నారు. అందుకే మహిళా శక్తి క్యాంటీన్ లు క్వాలిటీ పై రాజీ పడొద్దన్నారు. పల్లె రుచులు, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో కుట్టించి పంపిణీ చేసిన డీఆర్ డీవోలకు, అధికారులకు అందరికీ అభినందనలు తెలియచేసారు. మార్పు చూయించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అక్షర జ్ఞానం అంతగా లేనీ మహిళలనూ ఆర్థిక వేతలుగా మార్చేలా కృషి చేస్తున్నాం అన్నారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన లక్ష్యం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే సెర్ప్ ఏర్పాటయిందన్నారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరిస్తాం అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహిళా పక్షపాతి అని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. సోనియా సోనియా గాంధీ తెలంగాణ కలను సహకారం చేశారన్నారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ చేతుల్లో మహిళలో ఎంతో నష్టపోయారని వాపోయారు. అందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంక్ రుణాలు అందిస్తాం అన్నారు. మహిళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించండి అని సూచించారు. ప్రజా సేవకు మించిన తృప్తి లేదన్నారు. ఆర్డీఓ లు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలన్నారు. వారం రోజులపాటు ఒక డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళ బాగుంటేనే సమాజం బాగుంటుందన్నారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా తమ కాళ్ళ మీద నిలబడేలా అధిక సాధికారత సాధించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందిన తర్వాత ప్రభుత్వాలకే రుణాలు ఇచ్చే స్థాయికి ఎదుగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ల్యాండ్ కేటాయింపులు మొదలుకుని..ప్రభుత్వ రాయితీల వరకు సహకరించమని కలెక్టర్లకు చెప్తామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే అధికారుల లక్ష్యం కావాలన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నమన్న సంతృప్తి అధికారులకు కలిగినప్పుడే ప్రభుత్వం సక్సెస్ అవుతుందన్నారు. మహిళా శక్తి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుందాం.. మంత్రిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. హైదరాబాద్ నలుమూలల శిల్పారామాలు ఏర్పాటు చేసి డ్వాక్రా బజార్లను ప్రారంభించాలన్నారు. ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవద్దని అధికారులకు సూచించారు. మహిళా సంతోషంగా ఉంటే కుటుంబ సంతోషంగా ఉంటుంది..కుటుంబం సంతోషం ఉంటే మీ.. రాష్ట్రం, దేశం సంతోషంగా ఉంటుందన్నారు. అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూలం అని గుర్తు చేశారు. కుటుంబము ఆరోగ్యం గా ఉండాలంటే మహిళా ఆర్థిక ప్రగతి మీదే ఆధారపడి ఉంటుందన్నారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా మహిళా సంఘాలు పనిచేయాలని తెలిపారు.



వివాహ దినోత్సవ సందర్భంగా బిజెపి నాయకులు శీలం తిరుపతిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న స్నేహితులు

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుకలు

రాజేంద్రనగర్,జూన్ 20(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు శీలం తిరుపతిరెడ్డి 22 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయన నివాసంలో స్నేహితులు,బంధువులు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం శీలం తిరుపతిరెడ్డి దంపతులతో కేక్ కట్‌చేయించి శాలువా కప్పి సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వివాహ వార్షికోత్సవంలో స్నేహితులు పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, సూర్ రెడ్డి సాయిరెడ్డి,ఔరాది రమేష్,మాడపాటి కిషోర్ కుమార్,శీలం జగన్మోహన్ రెడ్డి,సూర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి,సూర్ రెడ్డి సాయి కృష్ణారెడ్డి, మెక్కొండ ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




టీఎన్జీవో రాష్ట ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ ఎం హుస్సేన్ ( ముజీబ్) సన్మానిస్తున్న హార్టికల్చర్ యూనివర్సిటీ ఉద్యోగ సంఘం నేత పోతురాజు యాదయ్య

## టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ ఎం హుస్సేన్‌ను సన్మానించిన హార్టికల్చర్ ఉద్యోగ సంఘం నాయకులు

రాజేంద్రనగర్, జూన్20(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ ఎం హుస్సేన్ (ముజీబ్)ను హార్టికల్చర్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పోతరాజు యాదయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముజీబ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి చెన్ హిరామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రజనీకాంత్, వైస్ ప్రెసిడెంట్ టి.కుమార్, రామకృష్ణపరమహంస, మూర్తి, బెంజమిన్, శ్రీకాంత్, వెంకటస్వామి, సయ్యద్ జహంగీర్ అలీని సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీష్ కలిశారు. ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యపై చర్చించారు.

## టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి



రాజేంద్రనగర్,జూన్ 20(ప్రభాత ఉదయం) టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న శ్రీకాంత్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవీ లభించింది. 22 ఏళ్లుగా జర్నలిస్ట్ గా రంగారెడ్డి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండే శ్రీకాంత్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా అందరి మన్ననలు పొందారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన ముందుంటారని, ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకొని జిల్లా పేరును అగ్రస్థానంలో నిలపాలని జిల్లా జర్నలిస్టులు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి ఎన్నికవ్వటం పట్ల జిల్లాలోని ఆయా నియోజలవర్గాల, మండలాల యూనియన్ నేతలు, జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ల నేతలు హర్షం ప్రకటించారు.

### జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా :శ్రీకాంత్ రెడ్డి :

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ వారి గొంతుకగా ఉంటానని నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వటానికి సహకరించిన యూనియన్ సీనియర్ నేతలకు,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులకు,నేషనల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు, జర్నలిస్ట్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు.అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందేలా కృషి చేస్తామన్నారు. రైల్వే రాయితీని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.మహాసభల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు ఇళ్ల స్థలాల పట్టాలపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఇది ఎంతో గొప్ప శుభవార్త అని పేర్కొన్నారు. మహాసభల్లో చేసిన తీర్మానాలను ముందుకు తీసుకెళ్లి అందరికీ అండగా ఉంటామన్నారు.




## నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి: సిపిఎం డిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం) నీటి పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని గద్వాల జిల్లా సిపిఎం కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం నీట్ పరీక్షల్లో అవకతవకలను వ్యతిరేకిస్తూ స్థానిక పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో మెడికల్ విద్యను చదవాలనుకునే విద్యార్థులకు ఆయా కళాశాలలో ప్రవేశాల కోసం నీట్ పరీక్షను జాతీయస్థాయిలో ఎన్ టి ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహిస్తున్నదని కానీ కేంద్ర ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాల పరిస్థితి అగమ గోచరంగా తయారైందని విమర్శించారు. ఎన్ టి ఏ పరీక్ష నిర్వహించిన విధానంపై అనే అనుమానాలు ఉన్నాయని అన్నారు మొదట ఈ పరీక్ష నిర్వహించే ముందు ఏ సిలబస్ ఉంటుంది పరీక్ష తేదీ గైడ్ లైన్స్ ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యేక పరిస్థితులు ఉంటే అక్కడి విద్యార్థులకు ఎలా ఈ పరీక్షలు నిర్వహిస్తారు అనే అంశాలతో ముందే ఎన్ టి ఏ పరీక్ష విధానాన్ని నిర్ణయిస్తుందని కానీ ఈ సంవత్సరం నీట్ పరీక్ష సిలబస్ ఐదు నెలలకు ముందే విధానాలను నిర్ణయించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఎన్సీఈఆర్టీ సిలబస్ నుండి కొన్ని మార్పులు చేశారని ఆ మార్పులతో ఆయా రాష్ట్రాల లో ఏ విధంగా పరీక్ష నిర్వహించాలని కనీసం రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థులకు కూడ ఎన్ టి ఏ తెలపలేదని అన్నారు. ఒకే పరీక్షా సెంటర్లో ఒకే సీరియల్ నంబర్ ఉన్న ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు రావడం తీవ్ర అనుమానాన్ని కలిగిస్తుందని అన్నారు. ఎన్ టి ఏ పరీక్ష పూర్తి అయిన పది రోజుల వ్యవధిలోనే కి ఇవ్వాలని కాని కి ఇవ్వడానికి నెలరోజుల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు అభ్యంతరాలు తెలపడానికి కూడా పెద్ద సమయం ఇవ్వలేదని వెంటనే ఫలితాలు విడుదల చేయడంలో ఉన్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు నీట్ పరీక్ష దేశంలో ఆయా రాష్ట్రాల పరిస్థితుల దృష్ట్యా గ్రామీణ పేద విద్యార్థుల దృష్ట్యా సరికాదని ఎన్ని అభ్యంతరాలు వచ్చినా కేంద్రం లెక్క చేయకపోవడమే ప్రస్తుత దుస్థితి కి కారణమన్నారు సామాజిక న్యాయానికి పాతరేసి రిజర్వేషన్ లను తుంగలో తొక్కి కోచింగ్ సెంటర్ల కు విద్యార్థులను దోపిడీ కి గురి చేయడమే నీట్ యొక్క లక్ష్యంగా మారిందని విమర్శించారు నీట్ పరీక్ష పత్రం లీకేజి ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలలోనే జరిగిందని ఎన్ టి ఏ, ఉన్నతాధికారుల పాత్ర పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు నీట్ పరీక్షను రద్దుచేసి గతంలో మాదిరిగానే ఆయా రాష్ట్రాలు పరీక్ష నిర్వహించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ వెంకటేష్ నరసింహ నరేష్ అంజి తిరుపతి రంగన్న పాల్గొన్నారు .



రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో సమావేశమైన పీపీఎన్ఐ సభ్యులు

## యేసయ్య మార్గంలో నడుచుకుంటున్న దైవ సేవకులు అభివృద్ధి చెందుతు ఎదగాలి

### రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతి

### రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో పీపీఎన్ఐ సమావేశం

బుద్వేల్, జూన్20(ప్రభాత ఉదయం) : ఏసుక్రీస్తు నామములో ముందుకు సాగుతూ, ఆయన వాక్యానుసారంగా జీవిస్తూ, అనేకమంది ప్రజలను ఆయన మార్గంలో నడిపిస్తున్న దైవ సేవకులు దినదినాభివృద్ధి చెందే వారిగా ఉండాలని రెవరెండ్ సామ్యూల్ పరం జ్యోతి అన్నారు. రాజేంద్రనగర్ మున్నా ఫుల్ గాస్పల్ చర్చిలో గురువారం ప్రేయర్ పార్ట్నర్స్ నెట్వర్క్ ఇండియా (పీపీఎన్ఐ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అల్వాల్ ప్రాంతంలో సేవ చేస్తున్న రెవరెండ్ బంగారు రాజు అధ్యక్షత వహించారు. ప్రార్థన కూడికలో పాల్గొన్న దైవ సేవకులను ఉద్దేశించి మహబూబ్ నగర్ లో దేవుని సేవ చేస్తున్న రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతి బైబిల్ సందేశాలను అందచేశారు. యేసయ్యలో ఆశీర్వాదాలు, దీవెనలు, అభివృద్ధి , సుఖ సంతోషాలు ఉంటాయని తెలిపారు. వాటిని పొందుకోవాలంటే ఆయన మార్గంలో నిక్కచ్చిగా నడుచుకోవాలన్నారు. ప్రార్థనల్లో పాల్గొన్న దైవ సేవకులకు మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సిహెచ్ ప్రభావతి లు బహుమతులను అందజేశారు. ప్రార్థనల్లో పి పి ఎన్ ఐ వ్యవస్థాపక సభ్యులు రెవరెండ్ అబ్రహం లింకన్ తో పాటు సిద్ధిపేట, మహబూబ్ నగర్ జిల్లాలు, హైదరా బాద్ నగరం నలుమూలల నుంచి దైవ సేవకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అన్ని మున్సిపాలిటీలకు భవనాలు నిర్మించాం: ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

### నియోజకవర్గ ప్రజలకు పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాము



బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బండ్లగూడ,జూన్ 20(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలో అన్ని మున్సిపాలిటీలకు భవనాలు నిర్మించామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తెలిపారు. గురువారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. ఎమ్మెల్యే భవన నిర్మాణ పనులను పరిశీలించి మిగిలిపోయిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...గత ప్రభుత్వ హయాంలో రూ.12 కోట్లతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నూతన భవనానికి నిధులు మంజూరు చేయించి భవనం నిర్మాణం చేపడం జరిగిందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి,అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు మహేందర్ గౌడ్,సాగర్ గౌడ్, సురేష్ గౌడ్,సాగర్ గౌడ్,మున్సిపల్ అధికారులు తదితరులుతదితరులు ఉన్నారు.



ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న బిజెపి రాజేంద్రనగర్ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

### బిజెపి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

రాజేంద్రనగర్,జూన్20 (ప్రభాత ఉదయం) ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్,రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని వాంబేకాలనీ,బృందావన్ కాలనీ, బాలాజీ నగర్ ప్రాంతాలలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజలు ఎదుగుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం పని చేయాలన్నారు.డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.నిర్ణీత సమయంలో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,జలవండలి మేనేజర్ వినాయక్,జియా, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్,డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్,రఘునాథ్,హనుమత్ రెడ్డి,శేషి రెడ్డి,మధు, ఎన్నూ రవి,శంకర్ రెడ్డి,తలారి చిన్న,ఆడికే శివ శంకర్,నరసింహ,ప్రతుష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలా?

టిడిపిలో గెలిచి టిఆర్ఎస్ లో చేరింది ఎవరు...?
ఉద్యమకారులను అణిచివేసి
ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేశారు...
ఎన్నికల కోడ్ కారణంగా
విధులు మంజూరు చేయకూడదు
అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని
కలుస్తా అంటారు
మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్‌ను
కలుస్తానంటారు
అభివృద్ధిపై రివ్యూ పేరుతో అధికారులను
బెదిరించడం సరికాదు....
అభివృద్ధిపై సమీక్ష జరిపితే జోనల్ కార్యాలయంలో
జలపాలి
కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు
శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించిన నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ లో చేరిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేస్తూ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ చేసి అధికారులను బెదిరించే విధంగా (బ్లాక్ మెయిల్) వ్యవహరించడం సరికాదన్నారు. రివ్యూ మీటింగ్ ని నిర్వహిస్తే జోనల్ కార్యాలయంలో గతంలో నిర్వహించలేదా అసలు క్యాంప్ కార్యాలయం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రివ్యూ మీటింగ్స్ పూర్తయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసం తనకంటే చిన్నవాడైన సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్ ను సైతం కలుస్తానని ప్రకటించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి మూడు నెలలుగా కుంటుబడిపోయిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకు పైగా ప్రభుత్వ నిధులు కేటాయింపులు జరుపకూడదనే విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపిలో చేరుతారా ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరుతారా అనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని ఆ విషయాన్ని బహిర్గతం చేయాలని శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులను పిలిపించుకొని ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధిపై తన ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్ పనుల పరిశీలన

**ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభం.**
**మొత్తం 20 పంపుల ఏర్పాటు**
**ప్రస్తుతం ఏడు పంపుల ద్వారా నీటి ఎత్తిపోత**
**నీటి లభ్యతను బట్టి దశలవారీగా మిగతా పంపుల ప్రారంభం వెల్లడించిన ఎండీ సుదర్శన్ రెడ్డి.**
**ఎనిమిదేళ్ల తర్వాత ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్.**



ఎల్లంపల్లి పంపింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 20(ప్రభాత ఉదయం) నగర ప్రజలకు మంచినీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముర్మూర్ వద్ద ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ పంపింగ్ పనుల్ని ఎండీ సుదర్శన్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి ప్రాజెక్టుకు వెళ్లి.. పంపింగ్ పనులు పరిశీలించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు.. ముందు జాగ్రత్త చర్యలుగా పంపింగ్ ప్రారంభించామని తెలిపారు. మొత్తం 20 పంపులు ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో ప్రస్తుతం 7 పంపుల ద్వారా నీరు ఎత్తిపోస్తున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని, నీటి లభ్యతను బట్టి.. మిగిలిన పంపులను కూడా దశల వారీగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గోదావరి పథకం ద్వారా నగరానికి 168 ఎంజీడీల నీరు తరలించనున్నట్లు వివరించారు.

### నీటి కొరత రాకుండా..


వర్షపాతం తక్కువ నమోదు కావడంతో ఎగువనున్న కడెం ప్రాజెక్టు నుంచి ఎలాంటి వరద లేదు. దీంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా తగ్గడం ప్రారంభమైంది. ఇది ఇలాగే కొనసాగితే హైదరాబాద్ నగరానికి గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ద్వారా అందించే నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయి. అందుకే అలాంటి ఇబ్బందులు రాకముందే.. ముందు జాగ్రత్త చర్యగా ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు.

### కీలక ప్రాంతాలకు నీటి సరఫరా..

ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో ఎక్కువ నీరు ఉంటే, గ్రావిటీ ద్వారా ముర్మూర్ లోని పంప్ హౌజ్ కు తీసుకొచ్చి.. అక్కడి నుంచి పంపింగ్ ద్వారా సిద్దిపేట్ దగ్గర్లోని మల్లారం పంప్ హౌజ్‌కు తరలిస్తారు. తర్వాత అక్కడి నుంచి నగరానికి సప్లై చేసేవాళ్లు. కానీ ఇప్పుడు నీటి మట్టం తగ్గిపోవడంతో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటి తరలింపునకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్ పరిధిలోకి వచ్చే.. మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, కుత్బుల్లాపూర్, అల్వాల్, మల్కాజ్ గిరి తదితర ప్రాంతాలకు గోదావరి జలాల ద్వారానే నీరు అందిస్తున్నారు.

### ఎనిమిదేళ్ల విరామం తర్వాత..

దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీరు సరఫరా చేశారు. చివరి సారిగా ఇక్కడి నుంచి 2016లో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోసి హైదరాబాద్‌కు తరలించారు. మరోవైపు ఇప్పటికే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ ఏర్పాటు చేసి, నీటిని తరలిస్తున్నారు. ఎమర్జెన్సీ పంపింగ్ పనులు పరిశీలించిన తర్వాత ఈ పర్యటనలో ఎండీ సుదర్శన్ రెడ్డి ముర్మూర్ లోని గోదావరి డ్రింకింగ్ వాటర్ ప్రాజక్టు పంప్ హౌజ్ ను సందర్శించి, స్కాడా రూం రికార్డులు పరిశీలించారు. ఆ తర్వాత మల్లారంలోని నీటి శుద్ధి కేంద్రాన్ని సైతం సందర్శించారు. అక్కడ నీటి శుద్ధి జరిగే ప్రక్రియ, నీటి పరీక్షల వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో కొత్త నీరు చేరే అవకాశం ఉన్నందున... ఆ సమయంలో గంటకు ఒకసారి శాంపిల్ తీసి టెస్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, జీఎం బ్రిజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మాధవరం సుదర్శన్ రావు జయంతి వేడుకలు

**ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు 66వ జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్ గూడషెడ్స్ రోడ్లోని ఆయన విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మాధవరం సుదర్శన్ రావు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో పాటుపడ్డారని, శ్రీకాకుళం నుండి వలస వచ్చిన వారికోసం ఎంతో శ్రమించి వారికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర కీలకమైనది అని అన్నారు.

# అప్పుడు ఐటిఐ కేంద్రాలు... మరింత టెక్నాలజీతో ఇప్పుడు ఏటీసీ కేంద్రాలు

**కెసిఆర్ న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలి...**
**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్**




కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంకేతిక నైపుణ్యాల కోసం ఐటిఐలను, ఏటిసిలుగా మార్చడానికి రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీమతి కాల్వ సుజాత గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హైదరాబాద్ కి ఏ జిల్లా నుంచి ఎవరు వచ్చినా ఐటీఐ సర్టిఫికెట్ ఉంటే ఏ కంపెనీలో అయినా ఉద్యోగం దొరికేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఐటీఐ లు నిరుపయోగంగా మారాయని, ఐటీఐ ల్లో నేర్పించే నైపుణ్యాలు విద్యార్థులకు ఉపయోగం లేకుండా పోయాయని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు చాలా రోజుల తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ఐటీఐలకి పూర్వవైభవం తీసుకురావాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించి భవిష్యత్ తరాలకి, విద్యార్థులకి మంచి భవిష్యత్ ఇవ్వాలని మంచి నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హరీష్ రావు తప్పులు మాట్లాడుతున్నారని, చంద్రబాబుని చూసి నేర్చుకోండి అని హరీష్ రావు మాట్లాడే మాటలకి కొంచమైనా విజ్ఞత ఉందా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఈ రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన హరీష్ రావు కెసిఆర్ ఘనత అన్నారు. కెసిఆర్ 3 రూపాయల 4 రూపాయల లోపు వచ్చే విద్యుత్ ని 6 రూపాయల పెట్టి కొని, ఎనభైతొమ్మిది వేల కోట్ల రూపాయల నాశనం చేసారని, అప్పుల పాలు చేసారని అన్నారు. కెసిఆర్ మీరు తప్పు చేయకపోతే మీరు ఎటువంటి అవినీతికి పాలుపడకపోతే మీరు నిజాయితీగా చేసి ఉంటే మీకు న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలని డిమాండ్ చేసారు.

# తలిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి

**కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



చిన్నారులకు నులిపురుగు నివారణ మందును వేస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం బాలానగర్ మండల ప్రాథమిక పాఠశాలలో బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మమత తో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు నులిపురుగులు ఉన్న పిల్లలకు పౌష్టికహార లోపం అలాగే రక్తహీనతలతో ఎప్పుడు అలసటగా ఉంటారని, అదేవిధంగా శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రను వేసినచో పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఓ డాక్టర్ మమత, డాక్టర్ రాజలక్ష్మి, సిహెచ్ఓ మన్మధమ్మ, పి హెచ్ ఎన్ రాములమ్మ, ఏఎన్ఎం రోహిణి, ఇందిరా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా నూతన కలెక్టరఆదర్శ సురభి పుష్పగుచ్చం అందజేస్తున్న జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ వామన్ గౌడ్

# వనపర్తి కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్

కొత్తకోట, జూన్ 20(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి ని గురువారం వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి , వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్ లు పుష్పగుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు అధికారిక బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కి పూలబోకే శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా అభివృద్ధికి తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని పాలనా పారదర్శకంగా ఉండాలని వారు కోరారు. నూతన కలెక్టర్ ఆదర్శ సురభి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్ వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి ని వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతన కలెక్టర్ ఆదర్శ సురభి ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# హైదరాబాద్ నుంచి కౌలాలంపూర్ వెళ్తున్న విమానానికి తప్పిన పెనుముప్పు

**టేక్ అప్ అయిన 15 నిమిషాల్లోనే తిరిగి లాండింగ్ అయిన విమానం.**
**విమానంలోని 130 మంది ప్రయాణికులు సురక్షితం.**

శంషాబాద్, జూన్ 20( ప్రభాత ఉదయం) హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కౌలాలంపూర్ బయలుదేరిన విమానంలో మంటలు చెలరేగడంతో పైలట్ అప్రమత్తమై ఆ విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ చేశారు. మలేషియా ఎయిర్ వేస్ కు చెందిన విమానం బుధవారం అర్ధరాత్రి తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి కౌలాలంపూర్ బయలుదేరింది. విమానం టేకప్ అయిన కొద్దిసేపటికి కుడి వైపు ఇంజన్లో మంటలు చెలరేగడాన్ని గమనించిన పైలట్ అప్రమత్తమై వెంటనే విమానాన్ని ల్యాండ్ చేయడానికి ఏటీసీ అధికారులను అనుమతి కోరారు. పరిస్థితిని గమనించిన ఏటీసీ అధికారులు అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి అనుమతి ఇవ్వడంతో విమానం తిరిగి సురక్షితంగా ల్యాండ్ అయింది. దీనితో అందులో ఉన్న ప్రయాణికులు. రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బందితోపాటు 130 మంది ఉన్నట్లు తెలిసింది. మొత్తానికి విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యి అందరూ క్షేమంగా ఉండడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలను గుర్తించి వెంటనే లాండింగ్ కి అనుమతి కోరిన పైలట్. కొద్దిసేపు పాటు విమానాన్ని గాల్లో చక్కర్లు కొట్టించిన ఏటీసీ అధికారులు. ప్రమాద తీవ్రతను గుర్తించి అత్యవసర లాండింగ్ కి అనుమతించిన ఏటి సి. మలేషియా ఎయిర్లైన్స్ విమానాన్ని సేఫ్ గా లాండింగ్ చేయించిన ఏటిసి విమానంలో సిబ్బందితోపాటు 130 మంది ప్రయాణికులు. విమానం సేఫా ల్యాండ్ కావడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు.

## నులిపురుగుల మాత్రలు మింగి ఆరోగ్యాలను కాపాడుకోవాలి

**కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సిరాజ్**




రాజేంద్రనగర్,జూన్ 20 (ప్రభాత ఉదయం) నులిపురుగుల మాత్రలు మింగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కాటేదాన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సిరాజ్ పేర్కొన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని కాటేదాన్ గణేష్ నగర్ పాఠశాలలో విద్యార్థులకు నూలు పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరాజ్ మాట్లాడుతూ...నులిపురుగుల వల్ల ప్రబలే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. రక్తహీనత, బుద్ధిమాంద్యం, సోమరితనం,తదితర వ్యాధుల నివారణ అరికడుతుందని తెలిపారు. నులిపురుగులు సన్నని దారంలాగా పేగులకు అంటిపెట్టుకుని రక్తాన్ని పీలుస్తుంటాయని తెలిపారు. కలుషిత ఆహారం తినడం వల్ల మూడు రకాలైన నులిపురుగులు కడుపులో చేరే అవకాశముందన్నారు. భోజనానికి ముందు తర్వాత, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రఘు,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ హీన,డాక్టర్ చేతన్, శివకుమార్,రవీందర్ రెడ్డి,స్థానిక నాయకులు భాస శ్రీనివాస్,లక్ష్మయ్య గుప్తా,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






తప్పిపోయిన బాలుణ్ణి తల్లిదండ్రులకు అప్పగించిన అత్తాపూర్ పోలీసులు

# బాలుని ఆచూకీ లభ్యం

బుద్వేల్, జూన్20(ప్రభాత ఉదయం): అత్తాపూర్ పాండు రంగా నగర్ నివాసి అరణేష్ శర్మ (10) ఉదయం 8:30 గంటలకు ఉషోదయ స్కూల్ కు వెళ్తున్నానని తన చెల్లి తో కలిసి వెళ్లాడు. పాఠశాలకు వెళ్ళలేదు. దీంతో ఆ బాలుణ్ణి చెల్లెలు ఇంటికి వచ్చి అన్న స్కూల్ కు రాలేదని తల్లిదండ్రులకు చెప్పింది. స్కూల్ కు వెళ్తున్న సందర్భంగా అన్న నన్ను కొట్టాడని, దానికి నేను అమ్మకు చెబుతానని అనడంతో భయపడి స్కూల్ కు రాలేదన్నారు. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా వెతికి అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు స్థానికంగా ఉన్న దేవాలయంలో చూడగా తప్పిపోయిన బాలుడు అక్కడ కనిపించాడు ఆ బాలుని వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారు

# అధికారుల ఆదేశాలను సైతం లెక్కచేయని వాటర్ ప్లాంట్ నిర్వాకులు

**సీజ్ చేసిన వాటర్ ప్లాంట్ సైతం సీజను తొలగించి నీటి వ్యాపారాలు చేసుకుంటున్న నిర్వాహకులు...**
**అక్రమ వాటర్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా లో అంతరాయం**
**చర్యలు తీసుకోవాలంటూ విద్యుత్ అధికారికి చంద్రారెడ్డి వినతి**

కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్ల ద్వారా నిత్యం లక్షల లీటర్ల తోడేస్తూ మౌలిక వనరులకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇదే విషయం పలుమార్లు సంబంధిత విభాగాల అధికారులకు వినతుల అందించి సమస్యను పరిష్కరించాలని విన్నవించినా అధికారులు మాత్రం వాటర్ ప్లాంట్ లపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కు, కూకట్ పల్లి మండల తహసిల్దార్ కు స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన వాటర్ ప్లాంట్లను తొలగించడంలో విఫలమవుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పలువురు సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల పక్షాన నిలబడడంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఆడింది ఆటగా పాడింది పాటగా నిత్యం లక్షల లీటర్లతో వ్యాపారం చేస్తున్నారు. ఒక్క పాపిరెడ్డి నగర్ లోనే సుమారు ఐదు వాటర్ ప్లాంట్ లు యెదేచ్ఛగా కొనసాగుతున్నాయి. తహసిల్దార్ ఆదేశాలతో ఆర్ఐ వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి పరికరాలను ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకువెళ్లిన మరుసటి రోజు సీజీలను తొలగించి సైతం వాటర్ ప్లాంట్లను కొనసాగిస్తున్నారంటే ప్లాంట్ల నిర్వాహకులు ఏ మేర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారో అర్థమవుతుంది . ఇందులో ఒక హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా సీజీలను తొలగించి ప్లాంట్లను నిర్వహిస్తున్న నిర్వాహకులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదీగాక వారికి పూర్తిస్థాయిలో సహకరించడంతో ప్రజలకు చెందాల్సిన మౌలిక వనరులు (భూగర్భ జలాలు) అడుగంటి పోతున్నాయి. నిత్యం బస్తీలో నీటి సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి.

### విద్యుత్ సమస్యలకు సైతం ప్లాంట్లు కారణం ...

వాటర్ ప్లాంట్ల ద్వారా భూగర్భ జలాలు ఎండిపోవడమే కాకుండా నిత్యం లక్షల లీటర్లను విద్యుత్ సహాయంతో తోడేస్తుండడంతో బస్తీలో నిత్యం విద్యుత్ సమస్య ఏర్పడుతూనే ఉంది. విద్యుత్ అంతరాయం కలగడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎప్పుడు పడితే అప్పుడు లో వోల్టేజ్ సమస్య లు అధికమయ్యాయి. అదే సమయంలో ఇంట్లో వాడే గృహప్రకారణాలు పాడైపోతున్నాయి. ఇదే విషయమై గురువారం విద్యుత్ అధికారి శరత్ బాబును పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కలిసి విద్యుత్ సమస్యకు కారణం అవుతున్న వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకొని మెరుగైన విద్యుత్తు సరఫరా చేయాలని వినతి పత్రం అందించి విన్నవించారు. స్థానిక నేతలు మొగుళ్ల కనగారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231. Cell: 9705231654.